18 వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు 10

# ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు





## -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో హైదరాబాద్ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుక ల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులందరికి టీచర్స్ డే శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజానిక మార్గదర్శకత్వంగా,దిక్సూచిగా సన్మానం చేసుకుంటున్నామంటే వారు ఈ సమాజానికి బాధ్యతగా మరింత మెరుగైనవిధంగా రీ జనరేట్ కావాలన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణగారి జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మాతృ దేవోభవ,పితృ దేవోభవ,ఆచార్య దేవోభవగా గురువులు గౌరవించబడతారని,ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంటే ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో కల్సి పనిచేస్తే సమాజం ముందుకు పోతుందన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత ముందుకు ఏలా వెళ్తున్నామో, విద్యా శాఖలోకూడా అన్ని పరీక్షల్లో ముందుండాలని, హైదరాబాద్ జిల్లాలో 80వేల మంది విద్యార్థులు, మిగతా 2లో



### ఫలక్‌నూమా ఆర్‌ఓబి పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి



## జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ఫలక్ నూమా ఆర్.ఓ.బి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ ఆమ్రపాలి చార్మినార్ జోన్ లో పర్యటించి చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బండ్లగూడ ఫ్లైఓవర్ జంక్షన్ పనులను పరిశీలించారు. బండ్లగూడ నుండి ఎర్రకుంట వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ, తులసీ నగర్ నుండి గౌస్ నగర్ వయా మైలార్ దేవల పల్లి కాటేదాన్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, ట్రిబ్యునల్ నుండి టిప్పు ఖాన్ మజీద్ వరకు, ఇంజన్ బౌలి, బాబా బజార్ నుండి భవాని నగర్ వరకు షేక్ ఫైజ్ కమాన్ నుండి డబిల్ పుర ఫ్లైఓవర్ వరకు ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఫలక్ నూమాలో చేపట్టనున్న ఆర్.ఓ.బి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రతిపాదిత రోడ్డు విస్తరణ. పనుల కోసం కావల్సిన భూసేకరణ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సి ఈ దేవానంద్, ఎస్ ఈ దత్తు పంతు, చార్మినార్ జోన్ సిటీ ప్లానర్ మాజిద్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని సిబిసిఐడి కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కెపిహెచ్బి డివిజన్ సిబిసిఐడి కాలనీ వాసులు మంచి నీటి సమస్య పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు తో కలసి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సిబిసిఐడి కాలనీ నుండి జంక్షన్ వరకు కనెక్షన్ ఇవ్వాలని అధికారులకు తెలిపారు. అనంతరం కెపిహెచ్బి 3 వ ఫేజ్ లోని బస్తి దవాఖాన లను ఆకస్మిక తనిఖీ చేశారు. బస్తి దవాఖాన లలో సరైన వైద్య సదుపాయలు లేక గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్తి దవాఖాన లలో వైద్య సదుపాయాలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, రాజేష్ రాయ్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, సిబిసిఐడి కాలనీ వాసులు పాల్గున్నారు.

సూర్య

శుక్రవారం
6 సెప్టెంబర్ 2024

## ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు



***మొదటిపేజీ తరువాయి...*** 6వేల మంది ఉపాధ్యాయులు,629కుపైగా పాఠశాలలు హైదరాబాద్‌లో ఉన్నాయన్నారు. విద్యా వ్యవస్థ మరింత పటిష్టం చేయాలన్నదే తమ ప్రభుత్వం ఆలోచనఅని, భవిష్యత్ భారతదేశ ఆశా కిరణాలను తీర్చిదిద్దే మిమ్మల్ని మీ సంఘాల నాయకులతో సమన్వయం చేసుకుని,19వేల ప్రమోషన్లు,30వేలకుపైగా ట్రాన్స్‌ఫర్‌లు ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. 25వేల పాఠశాలల్లో 1100కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంచి మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షల్లో పాస్ అయి మీకు ఉన్న పరిజ్ఞానం ఏవరికి ఉండదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళాలా ఆనే నామూషి ఉండకూడదని,విద్యార్థికి,ఉపాధ్యాయుడికి బంధం పెరగాలన్నారు. హుస్నాబాద్‌లో అన్ని పాఠశాలతో రివ్యూ పెట్టిన విద్యా వ్యవస్థలో ఏలా విజయవంతంగా ముందుకుపోవాలి,ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దిశా,నిర్దేశం చేశామని,హైదరాబాద్‌లో అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులను పిలిచి జిల్లాలోని పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఒక ఏజెండను తయారు చేయాలన్నారు. గతంలో పాఠశాలలకు విద్యుత్ బిల్లు వస్తే కట్టే పరిస్థితి ఉండకపోయేదని,ఇప్పుడు ప్రభుత్వమే విద్యుత్ బిల్లులను కడుతుందన్నారు. ప్రతి పాఠశాలల్లో తాగునీటి వసతులు కల్పించిందని, స్కూల్‌లో శానిటేషన సిబ్బంది పెట్టుకోడానికి రెమ్యూరేషన్ కూడా ప్రభుత్వం ఇస్తుందని వచ్చే విద్యా సంవత్సరంనుంచి అన్ని పరీక్షల్లో హైదరాబాద్ ముందుండేలా కలెక్టర్‌తో కల్సి ప్రనాళికలు రూపొందిస్తున్నామన్నారు. తాను,ప్రిన్సిపాల్ సెక్రెటరి బుర్రా వేంకటేశం,రామకృష్ణ, మాజీ డి.జి.పి. మహేందర్‌రెడ్డిలాంటివరు ఎంతో మంది ప్రభుత్వ పాఠశాల్లో చదివినవారేనని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని,ప్రతి ఉపాధ్యాయులు తన హాయంలో ఇంత మందిని ప్రయోజకులను తయారుచేశా అనే ఆనందం ఉంటుందన్నారు. అవార్డును అందుకుంటున్న ఉపాధ్యాయులందరికి మంత్రివర్యులు ప్రత్యేకంగా టీచర్స్ డే శుభకాంక్షలు తెలియజేశారు. మిగిలిన ఉపాధ్యాయులుకూడా అవార్డులు తీసుకోవాలని,తల్లిదండ్రుల తర్వాత గౌరవింపబడేది ఉపాధ్యాయులేఅని,తాను ఈ రోజు ఇక్కడ ఉన్న అంటే విద్యా నేర్పిన గురువులు,రాజకీయ గురువులేఅని వారందరికి తాను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ విద్య మొక్క ప్రాధాన్యత వెలకట్టలేనిదని, చదువును మించిన ఆస్తిలేదని,విద్యను ఆర్థించడంలో తల్లిదండ్రులు,గురువుల పాత్ర ఎంత ఉందని,వారి కృషివల్లే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఏదగాలంటే ఉపాధ్యాయుల స్పూర్తి ఆదర్యవంతమైన సందేశాలు ఏంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి విద్యార్థి తాను సైంటిస్ట్,డాక్టర్,ఇంజనీర్,అడ్వకేట్ అవుతానని ప్రతినబూనాలని,హైదరాబాద్ జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఏంతగానో కృషి చేసుతదన్నారు. హైదరాబాద్ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా 384 పాఠశాలల్లో మౌళిక వసతులు, డ్రింకింగ్ వాటర్,ఏలక్ట్రిసిటీ,శానిటేషన్ రిపేర్లు చేపట్టడం జరిగిందని,ఇప్పటివరకు 320 పాఠశాలల్లో పనులు పూర్తిఅయి పెయింటింగ్ సిద్ధంగా ఉన్నాయన్నారు. సెప్టెంబరు,20లోపు అన్ని పాఠశాలలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఆనర్గళంగా చదవడం రాయడం రావాలని,ఎఫ్.ఎల్.ఎన్.కార్యక్రమంను సమర్థవంతంగా నిర్వహించి,రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు. చివరగా విద్యార్థులు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి,అందరిని ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, కార్పొరేటర్ బిష్వం సురేఖ,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్, నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌సాగర్, డిప్యూటీ ఈ.వో.,డిప్యూటీ ఐ.ఓస్., హెచ్.ఎం.లు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### గుల్జార్ హౌస్ పరిసర ప్రాంతాల్లో భద్రతపై

## వ్యాపార వర్గాలతో పోలీసు అధికార్ల సమావేశం



చార్మినార్, మేజర్ న్యూస్:గుల్జార్ హౌస్ పరిసర ప్రాంతాల్లో భద్రతపై సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అంశంపై మహాదేవ దేవాలయం పరిధిలో వ్యాపార వర్గ ప్రతినిధులతో పోలీసు ఉన్నతాధికార్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సౌత్ జోన్ అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, చార్మినార్ డివిజన్ ఏసీపీ %ూ%.చంద్ర శేఖర్, చార్మినార్ ఇన్ స్పెక్టర్ కె.చంద్ర శేఖర్ పాల్గొన్నారు. గుల్జార్ హౌస్ పరిసర ప్రాంతాలలో భద్రత పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. నిరంతర నిఘా కోసం ఆ ప్రాంతంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వర్గ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యాపార వర్గాల అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీతో సహా దాదాపు (31) జ్యువెలర్స్ షాప్ హోల్డర్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు పాల్గొని సమస్యలను పరిష్కరించారు.

## రాయి కుంట చెరువును కబ్జా బారి నుండి కాపాడండి

### వెలిమెల గ్రామ రైతుల ఆందోళన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వెలిమెల గ్రామంలో సర్వేనెంబర్ 421లో 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాయికుంట చెరువును ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు రాజ్యం మహిపాల్ గౌడ్ కబ్జా బారి నుంచి కాపాడాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో రైతులు ఖానాపురం శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎల్లారెడ్డి, ఖానాపురం కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం మండలం, వెలిమెల గ్రామంలో ఉన్న రాయి కుంట చెరువు, సర్వే నంబర్ 15 లో ఉన్న 30 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామ మాజీ సర్పంచ్ ఆక్రమించాడని తెలిపారు. గతంలో ఈ భూముల చుట్టూ అప్పటి కలెక్టర్ స్మిత సబర్వాల్ రక్షణ కోసం ఫెన్సింగ్ సైతం ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. చెరువు నీటిని ప్రత్యేక పైపుల ద్వారా బయటకు తోడటమే కాకుండా, తూమును సైతం ధ్వంసం చేశాడని వెల్లడించారు. చెరువు పై ఆధారపడిన రైతుల భూములను సైతం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. రైతుల భూములకు వెళ్లే దారిని సైతం కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన చెందారు. ఇతని కబ్జాలపై రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు ,హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కనుక ప్రభుత్వం వెంటనే ఈ మాజీ సర్పంచ్ కబ్జా భారీ నుండి చెరువును, ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. చెరువు తూమును పునర్నిర్మించడమే కాకుండా రైతుల పొలాలకు దారిని సైతం ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చెరువుకు సంబంధించిన చిత్రపటాన్ని వారు ప్రదర్శించారు.

## గురువులు దైవంతో సమానంః డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః గురువులు దైవంతో సమానమని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జవహర్‌న గర్‌లోని అన్ని పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డిప్యూటి మేయర్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయులకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా రెడ్డిశెట్టి మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు. జీవితంలో ప్రథమ స్థానం తల్లిదండ్రులదైతే ద్వీతియ స్థానం విద్యాబుద్దులు నేర్పే గురువులదేనని, అందుకే గురువులు దైవంతో సమాన ంగా చూడాలని పెద్దలు చెబుతుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు ఎండి అజమ్, ఉపాధ్యాయులు రాజేందర్, మల్లిఖార్జున్‌రావు, కొండయ్య, ఉషారాణి, నాయకులు శ్రీమాన్,విద్యార్థివిద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసిన గాదెరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ఃభారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ 146వ జయంతిని పురస్కరించుకుని గురువారం గుడిమల్కాపూర్ ఉషోద యాకాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ వివేకానంద హైస్కూల్‌లో టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని,సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద హైస్కూల్,పుపిల్ ఇన అసోసియేషన విత్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షాల్‌వర్ట్స్ డిస్ట్రిక్టు 320-బి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రత్యేకంగా పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డిని,డిస్ట్రిక్ట్ క్యాబినేట్ అడిషనల్ సెక్రెటరి భీమిడి అవంతి రెడ్డి,సిహెచ్. పురుషోత్తం,లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్టల్‌వార్ట్స్ ప్రెసిడెంట్ రూపా పురుషోత్తంలను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, టీచర్స్ డే శుభకాంక్షలు తెలియజేశారు. వివేకానంద హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తీర్ణులై ,ముంబాయిలోని ఇంజినీరింగ్ కాలేజీలో ఐఐటి సీటును సాధించిన విద్యార్థినికూడ వారు ఘనంగా సత్కరించారు. అంతకుముందు గాదె శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,అందరికి టీచర్స్ డే శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులందరు పాఠశాల గురువులందరిని ప్రత్యేకంగా గౌరవించి,సత్కరించి,గురు పూజోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ లోని వివిధ డివిజన్ల నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం రానున్న వినాయక చవితి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది.

## విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడే : కార్పొరేటర్ అగం పాండు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని కార్పొరేటర్ అగం పాండు అభివర్ణించారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం బాచుపల్లిలో ప్రైమరీ, జడ్పీహెచ్ఎస్ స్కూల్స్ అలాగే రాజీవ్ గాంధీ నగర్, సాయి నగర్, ఇందిరా నగర్ కాలనీ స్కూల్స్ లో ఉన్నటువంటి మొత్తం 80 మంది టీచర్స్ కి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అగం పాండు సన్మానం చేయడం జరిగింది. విద్యా వాలంటీర్స్, అంగన్వాడీ టీచర్లు కూడా ఇందులో పాల్గొన్నారు. గత 10 సంవత్సరాల నుండి మమల్ని గౌరవిస్తున్నటు టీచర్స్ అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచ ప్రసిద్ధి చెందిన తమ పెరి-పెరి రుచిని హైదరాబాద్‌కు తీసుకువచ్చిన నాండోస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : తన ప్రత్యేకమైన ఫ్లేమ్-గ్రిల్డ్ పెరి-పెరి చికెన్ కు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రియమైన దక్షిణాఫ్రికా రెస్టారెంట్ బ్రాండ్ నాండోస్ హైదరాబాద్‌లోని ఆర్ ఎం జెడ్ నెక్సిటీలో ప్రారంభమ వుతోంది. ఈ అందమైన న్యూ కాసా (పోర్చుగీస్‌లోని రెస్టారెంట్) నవాబుల నగరంలోకి నాండోస్ ప్రవేశించడాన్ని సూచి స్తుంది."ఆహార వైవిధ్యం, మసాలాల పట్ల ప్రేమకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్‌కు మా ప్రపంచ ప్రఖ్యాత పెరి-పెరి రుచు లను తీసుకురావడానికి మేం సంతోషిస్తున్నాం. భారత్ లో మా ఉనికిని పెంచుకుంటూ పోతున్నందున ఈ ప్రారం భం మాకు మైలురాయి" అని నాండోస్ ఇండి యా సీఈఓ సమీర్ భాసిన్ అన్నారు. "మా ప్రామాణిక రుచులు దక్షిణాఫ్రికాలో పుట్టాయి కానీ భారతదేశంలోని మసాలాప్రియుల కోసం రూపొందించబడ్డాయి. పెరి-పెరి - ఆఫ్రికన్ బర్డ్స్ ఐ చిల్లీతో తయారు చేయబడింది - ఇది నాండోస్ అనుభవానికి గుండెకాయ. మా సాస్‌లు, బేస్టింగ్‌లు, మెరినేడ్స్ అన్నీ తాజా, అసలైన పదార్థాలతో తయారు చేయబడ్డాయి. కృత్రిమ రుచులు లేదా రంగులు లేవు. మేం ఫ్లేమ్-గ్రిల్ చేస్తాం, ఎందుకంటే ఇది చాలా రుచిగా ఉంటుంది. కొవ్వు పదార్థాన్ని తగ్గిస్తుంది. రెగ్యులర్ బేస్టింగ్ అనేది దానిని చాలా రసవంతంగా ఉంచుతుంది. పెరి-పెరితో ఫైనల్ బేస్టింగ్ కస్టమర్ ఇష్టపడే వేడి స్థాయికి అనుకూలీకరించబడుతుంది. అదే మా చికెన్ ప్రత్యేకత. నాండోస్ ప్రేమికులు ఇప్పుడు హైదరాబాద్‌లోని ఆర్‌ఎం జెడ్ నెక్సిటీలో ఉన్న మా కొత్త కాసాలో లెజెండరీ ఫ్లేమ్-గ్రిల్డ్ పెరి-పెరి చికెన్‌ని ఆస్వాదించవచ్చు" అని అన్నారు. ఆఫ్రికా కొన నుండి భారతదేశానికి, వైవిధ్యభరితమైన భూమికి ఈ సంస్థ ప్రయాణం ఒక సాహసం. ఇది 36 సంవత్సరాల క్రితం దక్షి ణాఫ్రికా లోని జోహాన్స్ బర్గ్‌లోని ఒకే ప్రదేశంతో ప్రారంభమైంది - ఇప్పుడు 5 ఖండాలలోని 24 దేశాలలో విస్తరించి ఉంది. జోహాన్స్ బ ర్గ్ నుండి లండన్, షికాగో, సిడ్నీ, కౌలాలంపూర్ మరియు ఇప్పుడు హైదరాబాద్ వరకు, నాండోస్ ఎప్పుడూ వేడి వేడి పదార్థాలని తె స్తుంది. నాండోస్ కొత్త కాసా ఆర్‌ఎంజెడ్ నెక్సిటీ హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీలో ఒక ప్రధాన కార్పొరేట్ హబ్‌లో ప్రారంభించబడింది. రెస్టారెంట్ అసలైన, సమ కాలీన దక్షిణ ఆఫ్రికా కళలు, ఫర్నిచర్‌ను కలిగి ఉంది. 2088 చ. అడుగుల నాండోస్ దాదాపు 74 మంది కస్టమ ర్లకు డైన్-ఇన్ సీటింగ్‌ను అందిస్తుంది. సోమవారం నుండి ఆదివారం వరకు ఉదయం 11:30 నుండి రాత్రి 11:30 గంటల వరకు.అందుబాటులో ఉంటుంది.

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంపికయిన హైదరాబాద్ వెయిట్ లిఫ్టర్ జె. సాయి వర్ధన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ మరియు సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో హైదరాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారుడు డా. అంబేడ్కర్ కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. ఇతడు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఔరంగబాద్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. సాయి వర్ధన్ (యూత్) 89 కేజీల విభాగంలో పథకాన్ని సాధించి హిమాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంపిక అయినట్లు తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ తెలిపింది. ఈ సందర్భంగా హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడంలో మా హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ లు శివకుమార్, శ్రవణ్ కుమార్, రాజు, జింఖానా కోచ్ హేమ లత పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను రాజకీయాలకు ముడిపెట్టి ఆటంకపరచవద్దు...

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విటల్వాడి బస్తీలోని దుర్గా ఐస్ క్రీమ్ వీధిలో సుమారు రూ.కోటి 50 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు గురువారం మున్సిపల్, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. నూతన వాటర్ , సీవరేజ్ లైన్ తోపాటు సీసీ రోడ్డును సైతం నిర్మించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ క్రమంలో నూతన వాటర్, సీవరేజ్ లైన్ పనులు పూర్తి అయ్యాయి. ఇటీవల రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా తవ్వారు. కానీ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయి. ఈ నేపథ్యంలో బస్తీ వాసులు వినాయక చవితి నేపథ్యంలో విగ్రహ ఏర్పాటుకు తవ్విన రోడ్డు పనులు ఆటంకంగా నిలవడంతో కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ అధికారులను, కాంట్రాక్టర్ ను పిలిచి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. తవ్విన మట్టిని వెంటనే తొలగించి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని మున్సిపల్ అధికారులకు కార్పొరేటర్ సూచించారు. రోడ్డును తవ్వే క్రమంలో వాటర్ లైన్ డామేజ్ కావడంతో సరి చేయాల్సిందిగా సంబంధిత జలమండలి జిఎం, డిజిఎం, మేనేజర్లకు విజ్ఞప్తి చేశారు. దీనిపై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని సైతం కార్పొరేటర్ ఫోన్లో సంప్రదించారు. అనంతరం సత్వరమే పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో తవ్విన రోడ్డు ప్రాంతంలో ఉన్న మట్టి దిబ్బలను తొలగిస్తామని అధికారులు తెలిపారు. కార్పొరేటర్ మున్సిపల్ ,జలమండలి



అధికారుల సమన్వయ పరిచి రోడ్డు పనులను విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలగకుండా పూర్తిచేసేందుకు ప్రణాళికను సూచించారు. దీంతో కార్పొరేటర్ సూచన మేరకు పనులను ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. డివిజన్లో జరిగే అభివృద్ధి పనులను సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా పూర్తి చేసుకుందామని కార్పొరేటర్ అన్నారు. జరుగుతున్న పనులపై అవగాహన లేని కొంతమంది నేతలు ఆర్భాటాలకు పోయి పనులకు ఆటంకం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, జలమండలి అధికారులు, నాయకులు మహేష్ గౌడ్, అలీ భాయ్, సుబ్బయ్య ,హనీష్, అభిషేక్ రెడ్డి, సత్యనారాయణ లాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైదేహినగర్ లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ డైరెక్టర్ పాలోజు శశాంక్‌కు బెస్ట్ టీచర్ అవార్డు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం వైదేహినగర్ లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ డైరెక్టర్ పాలోజు శశాంక్‌కు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ టీచర్ అవార్డు ను ప్రధానం చే శారు. ఈ అవార్డును శిక్షణా రంగంలో ఆయన అత్యున్నత సేవలకు గుర్తింపుగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్‌రెడ్డి, లయన్ సిహెచ్. ప్రసాద్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గంపా నాగేశ్వర్‌రావులు అందజేశారు. పాలోజు శశాంక్ గత 20 సంవత్సరాలకు పైగా విద్యా రంగంలో విశేష కృషి చేస్తు వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన విద్యా రంగంలో చేసిన సేవలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యతను పెంచిందని, మరింత స్పూర్తితో విద్యార్థుల ఉన్నతికి ముందుకు సాగుతానని ఈ సందర్భంగా శశాంక్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వాటర్ పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ :యాఖుత్ పురా నియోజకవర్గం పరిధిలోని తలాబ్ చంచలం డివిజన్ లోని అమన్ నగర్ బి లో గురువారం యాఖుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ స్థానిక కార్పొరేటర్ సమీనా తో కలిసి కొనసాగుతున్న వాటర్ పైప్ లైన్ పనులను పరిశీలించారు. అనంతరం డివిజన్లో పర్యటిస్తూ డివిజన్లోని సమస్యలను నేరుగా ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. డివిజన్లోని సమస్యలను వీలైనంత త్వరగా ఒకటి ఒకటిగా పూర్తి చేస్తానన్నారు. వాటర్ పైప్ లైన్ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు...

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అంతటి అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



హైదరాబాద్, మేజర్ న్యూస్ :సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు గురువారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అంతటి అజయ్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంతటి అజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి కు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంతటి అజయ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,గుండెల రాయుడు,బత్తుల మహేష్ గౌడ్ ,మాదగోని శ్రీనివాస్ గౌడ్, పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు..

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన రవీందర్ యాదవ్

### గురువే అందరికి మార్గదర్శి, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్



చందానగర్, మేజర్ న్యూస్ : గురువు లేకపోతే జీవితంలో ఎవరూ సక్సెస్ కాలేరని, ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో రూపంలో గురువు ఉంటారని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. గురువు ఆశీర్వాదంతోనే జీవితానికి సన్మార్గం దొరుకుతుందని వెల్లడించారు. విజయవంతమైన జీవితానికి గురువే పునాదిగా నిలుస్తారని కొనియాడారు. టీచర్స్ డే సందర్భంగా గురువారం మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఎనిమిది మంది టీచర్స్ ను ఘనంగా సత్కరించి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్ర అన్నారు. జీవితంలో మొదటి గురువు తల్లి.. అక్కడి నుంచి పాఠశాలలో విద్య నేర్పిన ప్రతి గురువు మన జీవితంలో ఎదుగుదలకు కారకులు అవుతారన్నారు. మనకు జ్ఞానాన్ని బోధించి, ముందుకు సాగడానికి సన్మార్గ బోధన చేసేది గురువు మాత్రమేనని వెల్లడించారు. ఏమి ఆశించకుండా తల్లి, తండ్రుల తర్వాత మన ఎదుగుదలను కోరుకునేది టీచర్స్ అని కొనియాడారు.

## నారాయణగూడలో గుర్తుతెలియని శవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం దీపక్ థియేటర్ పక్కన గల రోషన్ మెడికల్ షాప్ వద్ద గుర్తు తెలియని శవాన్ని పోలీసులు కనుగొన్నారు. అడ్మిన్ ఎస్సై షఫీ తెలిపిన వివరాల ప్రకారం... 40 నుంచి 50 ఏండ్ల వయస్సున్న మోహన్ సింగ్ అనే వ్యక్తి రోషన్ మెడికల్ షాప్ వద్ద చనిపోయి పడి ఉన్నాడు. అందిన సమాచారంతో అక్కడికి వెళ్లి తాము అతనిని పరిశీలించగా తన జేబులో ఒక స్లిప్పు కనుగొన్నామన్నారు. దాని ఆధారంగా తను కింగ్ కోటి హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆ స్లిప్పుపై తన పేరు మోహన్ సింగ్ గా రాసి ఉన్నట్లు తెలిపారు. చనిపోయిన డెడ్ బాడీని తదుపరి శవ పరీక్షల కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించామని చెప్పారు. ఈ ఘటనపై క్రైమ్ నెంబర్ 302/2024 యూఎస్ 194 బి ఎన్ ఎస్ ఎస్ గా కేసు నమోదు చేశామని ఎస్సై షఫీ తెలిపారు

## నిర్మాణరంగంలో షైన్ కన్స్ట్రక్షన్స్ తమ ప్రత్యేకతను చాటుకోవాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





గాజులరామారం మేజర్ న్యూస్ : గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన షైన్ కన్స్ట్రక్షన్స్ అండ్ ఇంటీరియర్ నూతన కార్యాలయాన్ని గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో నిర్మాణ, ఇంటీరియర్ రంగాలు అతివేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నిర్మాణ రంగంలో షైన్ కన్స్ట్రక్షన్స్ అత్యంత ఆదరణ పొంది ప్రత్యేక గుర్తింపును సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు విజయ రాం రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవాబ్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తిరి మారయ్య, నాయకులు ఇబ్రహీం ఖాన్, సుంకరి చందు, తారా సింగ్, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, ఫెరోజ్, ఇస్మాయిల్, ఉపేందర్ రెడ్డి, జహంగీర్ ఖాన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజించాలి : ఎసిపి సర్దార్ సింగ్

### మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణి



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ మట్టి విగ్రహాలను పూజించాలని మహంకాళి ఎసిపి సర్దార్ సింగ్ పిలుపునిచ్చారు. గురువారం రాంగోపాల్ పేట్ డివిజన్ సోమసుందరం వీధి లో మొక్కల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయకులను భక్తులకు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్దార్ సింగ్ మాట్లాడుతూ.... పూర్వం మట్టి విగ్రహాలనే పూజించేవారని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగించే విధంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మక్తాల ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు. అనంతరం మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రకృతి పరిరక్షణ కోసం మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుండి ఉచిత మట్టి గణపతుల పంపిణీ చేస్తున్నామని, పిఓపి ద్వారా తయారు చేసే విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడడమే గాక జలాశయాలలో ఉండే జలచరులకు కూడా చేటు చేస్తుందని, ఆ జలచరులను తిన్న మనుషులకు కూడా ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని రక్షించడం మన మానవాళి బాధ్యతగా మక్తాల ఫౌండేషన్ వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఇన్స్ పేక్టర్ పరశురాం, మార్కెట్ ఇన్స్ పెక్టర్ రాఘవేందర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కర్ చారి, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ ధర్మకర్త సదానంద్, వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం మాజీ ధర్మకర్త తేజ్ పాల్, ఫౌండేషన్ సభ్యులు సుబ్రహ్మణ్యం, శివ కుమార్ చారీ, శివరతన్, వెంకటేష్ , పూర్ణ చందర్, రాజశేఖర్, ప్రకాష్, శ్రవణ్, వాణిశ్రీ, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయ,అధ్యాపకులను టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో సత్కరిస్తాం

### టిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ నేతల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సీనియర్ ఉపాధ్యాయ ,అధ్యాపకులను ప్రభుత్వం సత్కరిస్తున్న నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ ,అధ్యాపకులను టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో సత్కరించబోతున్నామని సంస్థ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి మురళీ మనోహర్, డాక్టర్ యు సిద్దేశ్వర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తెలంగాణ లెక్చరర్స్ ఫోరం( టీఎల్ఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సమన్వయకర్త పి నాగయ్యతో కలిసి వారు మాట్లాడారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం, పని చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు వీరిని గుర్తించినప్పటికీ వృత్తిపై ఉన్న మక్కువతో వారు వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ అధ్యాపకులు మాత్రమే సన్మానిస్తున్న ప్రభుత్వం, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులను గుర్తించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకుల శ్రమను సైతం గుర్తించాలని అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు. కానీ ప్రభుత్వం మా విన్నపాలను పెడచెవిన పెట్టిందని గుర్తు చేశారు. కనుక తాము టీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అధ్యాపకులను సన్మానించదలిచామని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి త్వరలో జరపనున్నట్లు తెలిపారు. దీనికోసం అధ్యాపక మిత్రులు టి ఎల్ ఎఫ్ టీఎస్ 777 ఎట్ ది రేట్ ఆఫ్ జీమెయిల్ డాట్ కాం లేదా గూగుల్ లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్మానానికి సంబంధించిన తేదీ, స్థలం త్వరలో ప్రకటిస్తామని వారు వెల్లడించారు.

## నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజల అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అనంతరం పలు ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం

- నేడు 8 వి రోడ్ పవన్ పూజా స్టోర్ వద్ద ఇకో ఫ్రెండ్లీ గణేష్ ఉచిత పంపిణీ
- బిఎన్‌రెడ్డినగర్ టీడీపి అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్దతులను పక్కనబెట్టి పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యతనివ్వాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడీ పి అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత సూచించారు. అందుకోసం పర్యావరణ హితం కోరుతు మట్టి గణపతులను పూజించాలనే సంకల్పంతో ఈనెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం వనస్థలిపురం సచివాలయనగర్ ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియం వెనుక 8 వి రోడ్‌లోని పవన్ పూజా స్టోర్ వద్ద సాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు ఇకో ఫ్రెండ్లీ గణేష్ విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఉంటుందని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలను ప్రతి మతం వ్యతిరేకిస్తుందని, ఇక భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉందని, పండుగల వెనుకున్న లక్ష్యం కూడా ఇదే అన్నారు. వినాయక ఉత్సవాలకు దేశం యావత్తు సిద్దమవుతోందని, పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యత ను కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని విజయ్‌నేత పేర్కొన్నారు. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందని, ప్రకృతిలో మమేకమవతు నేల – నీరు – పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటిని ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతుందని ఇదేమన భారతీయ సంస్కృతి గొప్పదనం కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే ప్రజలకు ఇబ్బందులు కలిగించే పద్దతులను పక్కనబెట్టి పర్యావరణ హిత గణపతుకు ప్రాధాన్యతనిద్దామని ఈ సందర్బంగా విజయ్‌నేత ప్రజలకు తెలియజేశారు. వివరాలకు కార్పెంటర్ శ్రీనివాస్ 9959969813 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని విజయ్‌నేత తెలిపారు.

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంపికయిన హైదరాబాద్ వెయిట్ లిఫ్టర్ జి.యం. రేవంత్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో హైదరాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారుడు సీతాఫలమండి శ్రీ సాయి విద్యావికాస్ జూనియర్, డ్రిగీ కాలేజీలో చదువుతున్నాడు. ఇతడు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, జైపూర్ లో శిక్షణ పొందుతున్నాడు. జి.యం. రేవంత్ (యూత్) 61 కేజీల విభాగంలో పథకాన్ని సాధించి హిమాచల్ ప్రదే శ్ లో జరిగే జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంపిక అయినట్లు తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ తెలిపింది. ఈ సందర్భంగా హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్స హించడంలో మా హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎప్పుడూ ముం దుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు శివకుమార్, శ్రవణ్ కుమార్, రాజు, జింఖానా కోచ్ హేమ లత పాల్గొన్నారు.

## 100కుట్టుమిషన్ల పంపిణీ..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః లయన్స్‌క్లబ్ ,సికింద్రాబాద్ ప్యారడైజ్ (డిస్ట్రిక్ట్ 320–హెచ్)ఆధ్వర్యంలో 100కుట్టుమిషన్లను త్యాగరాయగానసభలో పంపిణీ చేసారు.కుట్టుశిక్షణ ఇవ్వడమే గాక సుమారు 31మంది లయన్స్‌క్లబ్ సభ్యులు ఇచ్చిన విరాళాలతో కుట్టుమిషన్లనుపంపిణీ చేసారు.పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్,రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు–పావనీ వినయ్‌కుమార్, కే.రవిచారి, రచన తదితరులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గణేష్‌పద్మశాలి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. ఎన్.మనోహర్‌రెడ్డి, ఎన్.విశ్వేశ్వరరావు, గంపా నాగేశ్వరరావు, జయంత్‌సింఘీ,మారం సుబ్రహ్మణ్యం, చంద్రమోహన్, ఎంఎస్ ప్రకాశ్‌లు పాల్గొన్నారు.పూర్వ అధ్యక్షుడు ఎం.కమలాకర్ అన్నదానం నిర్వహించారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయాలి : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బేబీ పాండ్ ను కెపిహెచ్బి సీఐ వెంకటేశ్వర రావు తో, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సజావుగా, సంప్రదాయబద్ధంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జనం ఏర్పాట్లు చేయాలనీ నిమజ్జనం పాయింట్ల వద్ద పకడ్బందీ బార్ కేడింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఒక్కొక్క పాయింట్ వద్ద రెండు పెద్ద క్రేన్లు, ఒక చిన్న క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాండ్ లో తగినంత నీరు ఉండేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం స్థలాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను (స్విమ్మర్లను) మూడు షిఫ్టులలో నియమించాలన్నారు. గణేష్ నిమజ్జనం ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ నాయకులు నిరంజన్ గౌడ్, సురేష్, వాసు, హనుమంత రావు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుకుందాం : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను పూజిద్దామని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి ద్వారా పంపిణీ చేస్తున్న మట్టి వినాయకులను లింగోజిగూడ డివిజన్ వార్డు కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని పూజించాలని కోరారు. దానివల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. శు క్రవారం ఉదయం 10 గంటల నుండి లింగోజిగుడ డివిజన్ వార్డు కార్యాలయంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కాలనీవాసులు వచ్చి మట్టి వినాయకులను తీసుకువెళ్లగలరని కోరారు. నవరాత్రులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, కరుణ్ కుమార్, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహా గణపతికి పట్టు వస్త్రాలు??

### 75 కండువ, జంధ్యం, గరిక మాలను సమర్పించనున్న పద్మశాలి సంఘం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ మహాగణపతికి ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించనున్నట్లు సంఘం అధ్యక్షులు కడారి శ్రీధర్ తెలిపారు. గురువారం ఖైరతా బాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాగణపతికి సమర్పించనున్న పట్టు వస్త్రాలు 75 అడుగుల కండువా, జంధ్యం, గరిక మాలను సంఘం ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి, గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య లతో కలిసి ప్రదర్శించారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది నైపుణ్యవంతులైన చేనేత కళాకారులు పట్టు వస్త్రాలతో పాటు ఏకదంతునికి కండువా, జంజం, గరిక మాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన ఉదయం రాజ్ దూత్ చౌరస్తా నుంచి సాంప్రదాయ కళాలనుత్యాలైన ఒగ్గు డోలు గుస్సాడీ నృత్యం కోలాటాల నడుమ గుర్రపు బగ్గిలో ఊరేగింపుగా గణపతి చెంతకు తీసుకువస్తామని తెలిపారు.

భారీ కండువా, జంధ్యాలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, విశ్రాంత ఐఏఎస్ అధికారులు చిరంజీవులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారి వెంకటేష్, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్ హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి రావిరాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. విశిష్ట అతిథులుగా కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నీరజా ప్రభాకర్, భాషా సాంఘిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, నిఖిల్ చక్రవర్తి, సంతోష్, శ్రీధర్ శంకరయ్య, లక్ష్మీనారాయణ, రాజేశం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ఐ అండ్ పిఆర్ మాజీ డైరెక్టర్ రాజమౌళి పాల్గొంటారని చెప్పారు.

## అనర్హుడికి ఇచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రద్దు చేయాలి

### ఎస్ జి టి టీచర్, బూర శ్రీనివాస్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాఠశాలకు సరిగా రాని ఉపాధ్యాయుడు వీ.డి సత్యనారాయణ రెడ్డినీ ఉత్తమ ఉపాధ్యాయుడి గా హైదరాబాద్ జిల్లా డీఈఓ రోహిణి ఎంపిక చేయడంపై విచారణ జరిపించాలని ఎస్ జి టి టీచర్ బూర శ్రీనివాస్ విద్యా శాఖను డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో మిత్రుడు సాంబయ్య తో కలిసి ఆయన మాట్లాడారు. మారేడుపల్లి మండలం, అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ లెక్కలు మాస్టారుగా పనిచేస్తున్న వీ.డి సత్యనారాయణ రెడ్డి ఏనాడు పాఠశాలకు సక్రమంగా వెళ్లడని, పిల్లలకు పాఠాలు చెప్పడని ఆరోపించారు. ప్రైవేటుగా చిట్టీలు, ఓల్డ్ ఏజ్ హోమ్స్ నడుపుతూ తన వృత్తికి ద్రోహం చేసేవాడని అన్నారు. అటువంటి వ్యక్తిని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం అవార్డుకు ఉన్న విలువను అవహేళన చేసినట్లు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత లేని ఈ వ్యక్తిని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రకటించిన అధికారులు, హైదరాబాద్ జిల్లా డీఈఓ రోహిణి పై విచారణ జరిపించాలని కోరారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గవర్నర్ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ



మౌలాలి, మేజర్ న్యూస్: పర్యావరణ హితమే లక్ష్యంగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ గురువారం మట్టి గణపతి విగ్రహాలను సీనియర్ నేత వడ్డీ సుబ్బారావు తో కలిసి బీసీ కులాల ఐక్యవేదిక మల్కాజిగిరి కమిటీ నాయకులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీల ప్రజలకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈస్ట్ ఆనందబాగ్ కమ్యూనిటీ హాల్ పార్క్ లో, అదే విధంగా 11 గంటలకు దీన్ దయాళ్ నగర్ లో, వినాయకనగర్ చౌరస్తాలో 11.30 గంటలకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజిగిరి కమిటీ అధ్యక్షుడు కామల్ల ఐలయ్య, నాయకులు రొయ్యల కృష్ణమూర్తి, బత్తిని నర్సింహా గౌడ్, జోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సమస్యేతర డివిజన్‌గా తీర్చిదిద్దుతా

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కాలనీలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కార మార్గం చూపుతున్నానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు .డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరిన వెంటనే అక్కడికి వెళ్లి సంబంధిత అధికారులను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. సమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు .ఏ కాలనీలో సమస్య ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. హస్తినాపురం డివిజన్ ను సమస్యయేతర డివిజన్ గా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు బీసీ సమాఖ్య రాష్ట్ర నాయకులు దుర్గయ్య గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వరద బాధితులకు తక్షణమే రెండు తెలుగు రాష్టాల ప్రజలకు వివక్షా పూరతంగా సహాయం అందించాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :వరదలను జాతీయ విపృత్తు గా కేంద్రం ప్రకటించాలని దళిత బహుజన పార్టీ, జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ కేంద్రం ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. తక్షణమే తెలంగాణ ప్రాంతానికి రెండు వేలు కోట్లు, ఆంధ్ర కు ఐదు వేలు కోట్ల నిధులు విడుదల చేయాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. వరదల్లోని మృతుల కుటుంబాలకు ఏబై లక్షలు, గాయపడిన వారికి ఐదు లక్షలు సరస్వం కోల్పోయిన వారికి మౌళిక సదుపాయాలు కల్పన కోసం పది లక్షలు. వ్యవసాయం కూలీలకు రెండు లక్షలు. రైతు పంటలకు రెండు లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని. ఇళు ్ళ కూలిపోయిన వారికి ఉచితంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని,వరద బాధితుల ప్రజలందరికి అన్ని రకాల పన్నులు. ఫీజులు రద్దు చేయాలని. బాధితులకు 50 కేజీ ల బియ్యం. ఐదు కేజీలు పప్పు. నిత్యావసర వస్తువులు. వంట పా త్రలు. మంచినీరు. ఆహారం. బెడ్ షీట్ లు ఉచితంగా సరఫరా చేయాలని. విద్యుత్ ను పునరుద్దరించాలని.మందులు సరఫరా చేయాలని. ప్రజా ప్రతిని దులు అందరూ బాధితులకు సహాయం అందించాలని సహకరించగలరని పిలుపు నిచ్చారు.చెరువులు. కుంటలు. కాలువలను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి అక్రమంగా నిర్మాణం చేపట్టడం వలన వరద నీరు నివాసాలను ముంచె త్తడం జరుగుతుందని.. సహజ పకృతి కి విరుద్ధం గా మానవ తప్పిదాలు. ప్రభుత్వ తప్పిద విధానాలు వలనే తుఫాన్ ల్లో వరదతో మొత్తం ముంచేతుందని తెలిపారు. ప్రాణ. ఆస్తి నష్టం తీవ్రంగా జరుగుతుందని కృష్ణ స్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం లో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరి వసంతరావు.ప్రధాన కార్య దర్శి బీరం సతీష్ కుమార్. పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోలి నరేష్ పాల్గొన్నారు.

## గణేష్ నిమర్జనం ఏర్పాట్లను సజావుగా ఉండేలా చూసుకోవాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని గణేష్ నిమర్జనం వేడుకలను సజావుగా మరియు ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు గురువారం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మరియు సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సరూర్ నగర్ చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ సెప్టెంబర్ 7వ తేదీలోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సరూర్ నగర్ చెరువు తనిఖీ లో సందర్భంగా అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా గణేష్ ఉత్సవాలను విజయవంతంగా మరియు శాంతియుతంగా పండుగను నిర్వహించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తాము అని అన్నారు.చెరువు యొక్క పరిశుభ్రతను కాపాడాలంటే భక్తులు కూడా మాకు సహకరించాలని అన్నారు

## రాష్ట్రంలో సంభవించిన వరద బాధితుల సహాయార్థం ఒక రోజు వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందజే సినందుకు అభినందనలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో గురువారం టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్),జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్‌తోకల్సి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్‌కుమార్,లక్ష్మణ్,రవి ప్రకాష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన వరదలవల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రజానీకాన్ని ఆదుకోడానికి తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రెటరి జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు,డిప్యూటీ సెక్రెటరి జనరల్ డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) తదితరులు ప్రభుత్వ ఉద్యోగుల ఒక రోజు మూల వేతనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు,తమవంతు కర్తవ్యంగా వారికి అండగా నిలిచేందుకు ఉద్యోగుల బాధ్యతఅని,తాము ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు పూర్తిగా సహకరిస్తామన్నారు. సామాజిక సేవ చేయడంలో ఉద్యోగులు ఎప్పటికి ముందుంటారన్నారు. అనంతరం డా. ఎస్.ముజీబ్‌హుస్సేనీ ప్రసంగిస్తూ 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు,మిగతా ఉపాధ్యాయ,నాలుగవ తరగతి,పెన్షనర్ల సంఘం నేతలను సంప్రదించిన తర్వాత ఒక రోజు మూల వేతనాన్ని సి.ఎం. సహాయ నిధికి ఇవ్వాలని జే.ఏ.సి.లోఉన్న 205 సంఘాల ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని ఆయన తెలిపారు. ఈ నిర్ణయాన్ని తీసుకున్న వెంటనే మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డినికల్సి సమ్మతి పత్రంను అందజేయడంతో,అందుకు సి.ఎం. ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేశారన్నారు. తాము ప్రజలు కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటున్నామని, వారికి ఆపద వచ్చినప్పుడు వారికి అండగా నిలవడం తమ ప్రాథమిక కర్తవ్యమన్నారు. రాష్ట్రంలో రెండు,రెండు జే.ఏ.సి.లు ఉండడం ఏమాత్రం సబబుకాదని,అందరుకల్సి ఐక్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలతప్పా,రెండు జే.ఏ.సి.లవల్ల అటు రాష్ట్ర ప్రభుత్వంలో,ఇటు ఉద్యోగుల్లో సందేహాలు నెలకొంటాయని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కోశాధికారి జె. బాల్‌రాజ్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్,శ్రీధర్,శ్రీకృష్ణ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పట్టించుకోకపోతే మన జీవితాలు ఆగమైపోతాయి

### జాగృతి అభ్యుదయ సంఘం మట్టి విగ్రహాల పంపిణీలో వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరానున్న వినాయక చవితిని పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం, రాజా పాల డైరీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం బిఎన్‌రెడ్డినగర్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ సాయి మందిరం వేదికగా కాలనీ వాసులకు పర్యావరణ మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితాలు పర్యావరణంతో ముడిపడి ఉన్నాయని, పట్టించుకోకపోతే జీవితాలు ఆగమై పోతాయని, కాలుష్యం ఇలాగే పెరిగిపోతుంటే భవిష్యత్ లో జీవరాశి అంతమై పోతుందని, భావితరాలు, మన పిల్లల ఆరోగ్యకర జీవన శైలి కొరకు ప్రకృతిని కాపాడుకోవడం ఒక్కటే శరణ్యమని, ఈ విషయమై 16 సంవత్సరాలుగా జనాన్ని జాగృతం చేస్తున్న జాగృతి అభ్యుదయం సంఘం సభ్యులు అభినందనీయులని, జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్ చొరవ అమోఘం అని కొనియాడారు. పర్యావరణాన్ని రక్షించుకోవడం తనకు కూడా ఇష్టమని కాబట్టి బిజీ షెడ్యూల్ లో కూడా ఈ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎసిపి సూచించారు. కార్యక్రమంలో రాజా పాల డైరీ అధినేత దుబాయ్ రాజా, సాయి మందిరం కమిటి చైర్ పర్సన్ మారుతమ్మ, సరస్వతి, కాలనీ మాజీ అధ్యక్షురాలు భవాని, కుమారస్వామి, ఎన్సి మనోహర్, రవికుమార్, పద్మజ, మల్లికార్జున రావు, శ్రీరాములుగౌడ్, బాబా, వెంకట్‌రెడ్డి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రాంతాల్లో జలమండలి ఈడి పర్యటన



హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):డివిజన్ నం.6 పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈడీ మాట్లాడుతూ.. నాన్ డొమెస్టిక్ రెవెన్యూపై దృష్టి పెట్టాలని అధికారుల్ని ఆదేశించారు. నవ్య విహార్, ప్రశాసన్ నగర్ లో వర్షం వల్ల దెబ్బతిన్న సీవరేజీ పైపు లైన్ ను పరిశీలించారు. అక్కడి వినియోగదారుల ఇళ్లల్లో క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. బంజారా హిల్స్ రోడ్ నంబర్ 10 లో రోడ్ కటింగ్ వల్ల జరిగిన నీటి లీకేజీని పరిశీలించారు. బంజారాహిల్స్ లోని ఆనంద్ నగర్, వెంకట రమణ కాలనీలో నీటి నాణ్యత పరీక్షలు చేశారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత డీజీఎం, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వ సభ్యసమావేశం



ః అబ్రెపోస్ ఫైనాన్షియల టెక్నికల్ సర్వీసెస్ లిమిటెడ్ 32 వార్షిక స ర్వ స భ్య స మా వే శ ం జరిగింది.ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగులచే ఈ నాన్‌బ్యాంకింగ్ సర్వీస్ ప్రారంభమైంది.ఎండీ సత్యప్రసాద్‌తో పాటు పలువురు షేర్ హోల్డర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని సంస్థ ప్రగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమం సంస్థ కార్యాలయంలో జరిగింది. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః

## ఉపాధ్యాయులు భవిష్యత్ నిర్మాతలు - గౌరీ శంకర్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు భవిష్యత్ నిర్మాతలని వాసవి క్లబ్ కేసిజీఎఫ్ సికింద్రాబాద్ సీనియర్ సిటిజన్స్ ప్రెసిడెంట్ గౌరీశంకర్ అన్నారు. గురువారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి, టీచర్స్ డే సందర్భంగా అర్ పి రోడ్డులోని బూరుగు విశ్వనాథం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని అర్థం చేసుకొని మంచిగా చదువుకోవాలని కోరారు. అనంతరం వాసవి క్లబ్ వార్షిక కార్యక్రమాల్లో భాగంగా జర్నలిస్టులు రామానుజం విష్ణు ప్రసాద్, అరేటి భాస్కర్ లను కూడా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి మనసానిపల్లి అమర్నాథ్, కోశాధికారి ఎర్రం రాములు, డిస్టిక్ ఇన్చార్జి మంచికంటి ప్రకాష్, రీజియన్ చైర్మన్ అరుగుల ప్రకాష్ రావు, జోన్ చైర్మన్ కాపర్తి పాండురంగం, రీజన్ సెక్రెటరీ చందా జగదీష్, ఉపలాంచి రమేష్ బాబు, ఉపలాంచి రాజేశ్వరరావు, పోకల శంకర్, లోకుల జయప్రద్ గుప్తా, నాగమల్లి నందయ్య తదితరులు పాల్గొన్నారు

## గీతమ్‌లో ఉత్సాహంగా ఉపాధ్యాయ దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతిని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో 'ఉపాధ్యాయ దినోత్సవాన్ని' సగర్వంగా జరుపుకుంది. యువత ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కీలక పాత్రను, దేశ నిర్మాణానికి వారి అమూల్యమైన సహకారాన్ని గుర్తించడానికి ఈ ప్రత్యేక రోజు అంకితం చేయబడింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గీతం విద్యార్థులు,అధ్యాసకులంతా హాజరు కావడంతో సభ ప్రారంభమైంది. ఆయా విద్యార్థులు వారి వారి అధ్యాపకుల నిరంతర కృషి ,అంకితభావాలను గుర్తిస్తూ శుభాకాంక్షలు తెలియజేసి,వారి ఆశీర్వాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు సహ విశిష్ట ప్రముఖులు,ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. జ్ఞాన ప్రకాశానికి ప్రతీకగా ,జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.తమ విభిన్న ప్రతిభను ప్రదర్శించే పలు సాంస్కృతిక కార్యక్రమాలను కృతజ్ఞతా భావంతో విద్యార్థులు నిర్వహించారు.సంప్రదాయ ,పాశ్చాత్య నృత్యాలతో పాటు కచేరీలను ప్రదర్శించి, వాటిని తమ అధ్యాపకులకు అంకితం చేశారు. హృదయాలను హత్తుకునే ఒక వీడియో ను ఈ సందర్భంగా ప్రదర్శించి, అందులో తను అధ్యాసకులకు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. అంతేకాకుండా, అధ్యాపకుల కోసం కొన్ని ప్రత్యేక క్రీడాపోటీలను నిర్వహించి, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ప్రొఫెసర్ కె.మారుతీప్రసాద్ కు ఉత్తమ ఉపాధ్యాయుడు, పద్మజ లకు ఉత్తమ అధ్యాపకురాలు అవార్డులిచ్చి సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవన్నీ చిరస్మరణీయంగా మార్చడానికి సహకరించిన వారందరికీ విద్యార్థి సమన్వయకర్త కృతజ్ఞతలు తెలియజేశారు. చివరగా, హాజరైనై వారందరికీ ఫలహారంతో పాటు, తేనేటి విందును ఏర్పాటు చేశారు.

## తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్:పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదు లకు మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్య క్రమాన్ని తెలంగాణా హై కోర్టులో నిర్వహించారు . ఈ సందర్భంగా వంద లాది శ్రీ మహాగణపతి మట్టి వినాయక ప్రతిమలను న్యాయవాదులకు వితరణ ను అసోసియేషన్ అధ్యక్షుడు ఏ . రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసే విగ్రహాలు పర్యావరణ నికి హాని కలిగించే అవకాశం వుందని , అందుకోసం ఉత్సవాల ను నిర్వహించు కునే వారు తప్పని సరిగా మట్టి తో రూపొందించిన విగ్రహాలని మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని వారు తెలిపారు. విగ్రహ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన అసోసియేషన్ సభ్యుల కు న్యాయవాదులు అభినందించారు. కార్యక్రమం లో అసోసియేషన్ కార్యదర్శి శాంతి భూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# మట్టి గణపతులను పూజిద్దాం

### పర్యావరణహితంగా పండుగను జరుపుకుందాం ..సిఐ ముత్తు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణహితంగా పండుగను జరుపుకుందాం అని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐ ముత్తు అన్నారు. మన అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూకట్ పల్లి సర్కిల్ ఇనస్పె క్టర్ ముత్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తు మాట్లాడుతూ పర్యావరణహితమైన ఇటువంటి మంచి కార్యక్రమాన్ని మన అసోసియేషన్ వారు చేపట్టటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మన అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తోవలో...దిమ్మె..!పోవుడెట్లా...?

## - ఓల్డ్ సఫిల్ గూడలో పెరిగిన ట్రాఫిక్ సమస్య - ఏదైనా ప్రమాదం జరిగితేనే...పట్టించుకుంటారా...?



మౌలాలి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తాలో రాకపోకలకు ఇబ్బంది కరంగా పరణమించిన దిమ్మెను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఓల్డ్ సఫిల్ గూడ మీదుగా వినాయక్ నగర్, సాయి నాథాపురం, భరత్ నగర్, ఆర్టీసి కాలనీ , ఏఎస్ రావు నగర్ వరకు అనునిత్యం ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాక పోకలు సాగిస్తుంటాయి. 16 ఏ, 16 ఆర్ బస్సు లు ఈ మార్గంలో నడుపుతున్నారు. అటు సాయినాథాపురం నుంచి,ఇటు ఓల్డ్ సఫిల్ గూడ మీదుగా ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా వస్తుంటాయి. ముఖ్యంగా ఉదయం పాఠశాలలకు వెళ్ళే సమయంలోనూ,అదే విధంగా సాయంత్రం పాఠశాలలు నుంచి ఇళ్ళకు వెళ్ళే సమయంలో ఇక్కడ ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా వస్తే మాత్రం ఈ రోడ్డు అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ,తమకు తీవ్ర అసౌకర్యంగా ఉందని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది అనునిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి. ఇక్కడ మూల మలుపు వద్దే బస్టాప్ ఉంది. గతంలో ఈ టర్నింగ్ పాయింట్ వద్ద ఓ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండేది. ఇది ప్రమాదకరంగా మారడంతో స్థానికుల అభ్యర్ధన మేరకు,గత 4 సంవత్సరాలు క్రితం ఇక్కడి నుంచి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి, వేరే ప్రదేశానికి మార్చారు. కానీ, దీనికి సంబంధించిన దిమ్మె మాత్రం తొలగించ లేదు. అసలే ఆర్టీసీ బస్సు స్టాప్ వద్ద బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండే టర్నింగ్ పాయింట్ ఇది. ఒకే సారి ఎదురెదురుగా రెండు బస్సులు వస్తే మూల మలుపు వద్ద ఉన్న దిమ్మె వల్ల బస్సులు,ఇతర వాహనాల రాకపోకలకు, ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. ఈ దిమ్మెను దాటే క్రమంలో ఇక్కడ పలు మార్లు వాహన ప్రమాదాలు జరిగాయని స్థానికులు తెలిపారు. ఈ దిమ్మెను తొలగించాలని పలు మార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు, ట్రాన్స్ కో అధికారులకు విన్నవించినా స్పందన లేదని స్థానికులు వాపోయారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ఈ దిమ్మెను తొలగించి రోడ్డు విస్తరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### దిమ్మెను తొలిగించాలి : గౌలీకర్ దినేష్ కుమార్, ఓల్డ్ సఫిల్ గూడ



ఓల్డ్ సఫిల్ గూడ టర్నింగ్ లో ప్రమాదకరంగా మారిన ఉన్న దిమ్మెను ఇకనైనా తొలిగించాలి. టర్నింగ్ పాయింట్ లోనే దిమ్మె ఉండటంతో ఆర్టీసీ బస్సులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గత నాలుగు ఏళ్లుగా ఈ దిమ్మెను తొలగించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకునే నాధుడే లేడు. ఈ సమస్యను పలు మార్లు ట్రాన్స్ కో అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్ళా. అధికారులు, ప్రజాప్రతినిధులు మారి పోతున్నారు. సమస్య చెబితే ఇక్కడికి అధికారులు వస్తూ పోతున్నారు. చూస్తున్నారు.. కానీ, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ఇకనైనా ఈ దిమ్మెను తొలగించి, రోడ్డు విస్తరణపై అధికారులు దృష్టి సారించాలి.

## పిజియన్ ఎయిర్‌ఫ్యూజన్ ఎయిర్ ఫ్రైయర్ రోటిస్సెరీ ఓవెన్ ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హోమ్, కిచెన్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న స్టవ్ క్రాఫ్ట్ తాజాగా పిజియన్ ఎయిర్‌ఫ్యూజన్ ఎయిర్ ఫ్రైయర్ రోటిస్సెరీ ఓవెన్‌ను ఆవిష్కరించింది. ఇది 12 లీటర్ల కెపాసిటీతో వస్తుంది. ఈ ఎయిర్‌ఫ్యూజన్ ఆరోగ్య స్పృహ కలిగిన భారతీయుల కోసం రూపొందించబడింది. ఈ ఆల్ ఇన్ వన్ ఓవెన్ 360 డిగ్రీల వేడి ప్రసరణ సాంకేతికతతో లభిస్తుంది. 95 శాతం తక్కువ నూనెతో వంటలు చేయవచ్చు. నూనె లేకుండా వేయించిన క్రంచీ ఫుడ్ నుంచి సంపూర్ణంగా కాల్చిన వస్తువుల వరకు అనేక రకాల వంటలకు ఉపయోగపడుతుంది. 'ఎల్ఈడీ డిజిటల్ టచ్‌స్క్రీన్' ఇంటర్‌ఫేస్‌తో వస్తుంది. ఈ సందర్భంగా స్టవ్ క్రాఫ్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర గాంధీ మాట్లాడుతూ ఈ ఎయిర్‌ఫ్యూజన్ 80 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 200 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు కచ్చితమైన ఉష్ణోగ్రత నియంత్రణ ఉంటుందన్నారు. ఒకటి నుంచి తొంభై నిమిషాల వరకు సౌకర్యవంతమైన టైమింగ్ సెట్టింగ్‌లు కలవన్నారు. ఈ ఉపకరణం మూడు ముఖ్యమైన వంట ఫంక్షన్‌లను కూడా కలిగి ఉందన్నారు. అవి.. వెచ్చగా ఉంచడం, ముందుగా వేడి చేయడం, డీఫ్రాస్ట్ చేయడం అన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం



మౌలాలి, మేజర్ న్యూస్: మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందా మని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో శ్రీ మహా గణపతి మట్టి విగ్రహాలను వివిధ కాలనీల అసోసియేషన్ అధ్యక్షులకు, సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలు ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మౌలాలి డివిజన్ ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళలోనూ, కాలనీలలోని మండపాలలో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పువాటిల్లుతుందని తెలిపారు. ఈ విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల అవి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయని కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించి, ఆ విగ్రహాలను తమ తఇళ్ళ వద్దే చిన్న తొట్టెలను ఏర్పాటు చేసుకొని నిమజ్జనం చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా మహిళలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భావితరాల భవిష్యతు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ ప్రధాన కార్యదర్శి కాసుల శివ కుమార్ గౌడ్, వెంకటేష్ నేత, నాగేంద్రచారి, ఈస్ట్ మారుతీ నగర్ కాలనీ అధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ గార్డెన్‌లో క్రైస్తవ పుస్తక ప్రదర్శన

### గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ రియాజ్ చేతుల మీదుగా ప్రారంభం



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాధపురం ప్రశాంత్ గార్డెన్ లో గురువారం క్రైస్తవ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర లైబ్రరీస్ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్ ముఖ్య అతిథిగా హజరై, పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో గౌరవ అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబు రావు ఐపీఎస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ బి ఎక్సకీల్ లు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్ర పాస్టర్ (ఎల్ఈఎఫ్) బ్రదర్ అబ్రహం ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ టీజేఏసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ కే.బి. నాగమయ్య, రెవ డాక్టర్ జీచారయ్య మాట్లాడుతూ.. పుస్తకాలు చదవడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. చిన్ననాటి నుంచి పిల్లలకు పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని సూచించారు. ఈ పుస్తక ప్రదర్శనలో బైబిల్స్, కామెంటరీస్, చిన్నపిల్లల బైబిల్స్ కథల పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు, అనేక రకాలైన డెకరేటింగ్స్ ఐటమ్స్ ఉంటాయని, ఈ పుస్తక ప్రదర్శనను సెప్టెంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ జాసన్ డేవిడ్, రెవ డాక్టర్ నవీన్ చిత్తయి తదితరులు పాల్గొన్నారు.



## సీతాఫలమండి డివిజన్‌లో బ్రోకర్ల అండతో అక్రమ నిర్మాణాలు, చర్యలు తీసుకోవడానికి భయపడుతున్న అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి పరిధిలో పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని నామాలగుండు నుండి చిలకలగూడా వెళ్లే దారిలో గ్రౌండ్ +2 అనుమతులు తీసుకొని పార్కింగ్ స్థలాన్ని పక్కనపెట్టి షెటర్లు నిర్మిస్తున్నారని స్థానికుల ఫిర్యాదుల మేరకు సూర్య పత్రికలో పోయిన నెలలో వార్త ప్రచురణ వచ్చింది. కథనానికి స్పందించి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పరిమితులు లేని షటర్లకు నోటీసు ఇచ్చారని అధికారులు తెలిపారు. అయినా నిర్మాణదారుడు మరల పైన పరిమితులు లేని అంతస్తు నిర్మిస్తున్నారని అధికారులు అక్కడికి వెళ్తే, స్థానిక చోటామోటా నాయకులతోనే అధికారులకు ఫోన్లు చేసి మీరెందుకు నిర్మాణం పనులు ఆపుతున్నారని అధికారులను అటుపక్క వెళ్లొద్దని బెదిరించినట్లు చెపుతున్నారని అధికారులు చెప్పుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే పరిమితులు మించి నిర్మిస్తున్న నిర్మాణంపైన చర్యలు తీసుకోవాలని నూతన టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపీ ని కోరుతున్నారు.

## వయో భారంతో ఎన్జీఓస్‌కాలనీ వాసి వి. వి. సుబ్బారావు మృతి

### నివాళ్లు అర్పించిన కాలనీల వాసులు, కార్పోరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్ న్యూస్: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎన్జీఓస్‌కాలనీ వాసి, కాలనీ వాసులంతా భీష్మ పితామహుడుగా పిలుచుకునే వేమూరి వెంకట సుబ్బరావు (93) వయో భారంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాలనీల వాసులు, కళాకారులు పెద్ద ఎత్తున చేరుకొని సుబ్బారావు పార్ధీవ దేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాలనీకి పెద్ద దిక్కు అయిన సుబ్బారావు మృతి కాలనీకి, కళాకారులకు తీరని లోటన్నారు.



దేశంలోనే ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల విగ్రహ తొలి పూజకు హాజరు కావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , ఖైరతాబాద్ శాసన సభ్యులు ,మాజీ మంత్రి దానం నాగేందర్ ఆధ్వర్యం లోనీ ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ కృష్ణ యాదవ్ , శివ లాల్ యాదవ్ ట్రస్ట్ చైర్మన్ ,ఉత్సవ కమిటీ సభ్యులు మహేష్ యాదవ్, బాక్సర్ రాజులు ముఖ్యమంత్రి నీ అహోవించిన వారిలో ఉన్నారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# నారాయణగూడ డివిజన్‌ను ఆకస్మిక తనికి చేసిన జలమండలి ఎండి



- కలుషిత నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం!
- నారాయణగూడ డివిజన్ పరిధిలో ఎండీ పర్యటన
- వినియోగదారులతో ముచ్చటించిన ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నారాయణగూడలోని జలమండలి డివిజన్ కార్యాలయాన్ని ఎండీ అశోక్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డివిజన్ లో వచ్చిన ఎంసీసీ ఫిర్యాదుల్ని ఆయన సమీక్షించారు.
ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. అజామాబాద్, ముషీరాబాద్ ప్రాంతాల్లో వచ్చే కలుషిత నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అందుకోసం ప్రత్యేక ప్రణాళికల్ని రూపొందించాలని సూచించారు. రిజర్వాయర్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని శుభ్రం చేయాలని ఆదేశించారు. అక్కడి రహదారికి ఇరువైపులా పూల మొక్కలు నాటాలని సూచించారు.
అనంతరం రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లో మీటర్ ను ఆయన పరిశీలించారు. తర్వాత క్లోరినేషన్ రూమ్ కు వెళ్లి ఆ ప్రక్రియను పరిశీలించారు. క్లోరినేషన్ ప్రక్రియను ఆటోమేషన్ చేయడానికి సాధ్యాసాధ్యాల్ని పరిశీలించాలని సూచించారు. ఎండీ అక్కడి నుంచి హిమాయత్ నగర్ కు వెళ్లారు. నీటి సరఫరా సమయంలో వినియోగదారుల ఇంటికి వెళ్లి నీటి నాణ్యత పరిశీంచారు. నీటి నాణ్యతపై వినియోగదారులతో ముచ్చటించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూరు ప్రాంతాల నుంచి నీరు సరఫరా చేస్తుందన్నారు. కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే



వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

ఎండీ టెలీ కాన్ఫరెన్స్

అంతకుముందు ఉదయం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎండీ.. సీవరేజి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎయిర్ టెక్ మిషన్లను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ధ్వంసమైన మ్యాన్ హెూళ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు. మంచినీటి నాణ్యత పరీక్షల్ని రెట్టింపు చేయాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో క్లోరిన్ బిళ్లలు పంపిణీ చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. సీజీఎంలు, జీఎంలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం రామకృష్ణ, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

## వినాయక చవతి పండగను పర్యావణ హితంగా జరుపుకోవాలి

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి)వినాయక చవతి పండగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని నగర ప్రజలకు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.
గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నాగోల్, సరూర్ నగర్, మన్సూరాబాద్ చెరువులను సందర్శించి, చుట్టు పక్కల కాలనీ ప్రజలకు ఆమె మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణం పట్ల ప్రజలలో చైతన్యం కలిగించుటలో భాగంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవం 2024 ఏర్పాట్లపై సమన్వయ సమావేశం






శేరిలింగంపల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీ ఆర్ ఉపేందర్ రెడ్డి గారి సమక్షంలో వినాయక ఉత్సవం 2024 ఏర్పాట్లను సమీక్షించేందుకు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరంలో ఎదురైన సవాళ్లను ప్రస్తావించారు, తర్వాత ఈ సంవత్సరం వినాయక ఉత్సవం సజావుగా జరుపుకోవడం కోసం కొన్ని సూచనలు తెలియజేశారు. వాటిలో మంచినీటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడడం, ఊరేగింపు మార్గాల వద్ద చెట్ల కొమ్మలు తొలగించడం, పరిశుభ్రత కలిగిన ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, ఊరేగింపు మార్గాల్లో ఉన్న రహదారుల పై గోతులు పూడ్చడం, రోడ్లను తక్షణం మరమ్మతు చేయడం, హంగ్ అవుట్ కేబుల్స్ తొలగించడం వంటి అంశాలను చర్చించారు. సానిటేషన్ చర్యలను విస్తృతంగా చేపట్టడం, దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, ఊరేగింపు మార్గాల్లో వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడడం,విగ్రహాలు మునిగించే ప్రాంతాల్లో క్రేన్ల సంఖ్యను పెంచడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ చర్యల ద్వారా వినాయక ఉత్సవం 2024 సజావుగా, పరిశుభ్రంగా మరియు సురక్షితంగా జరగాలని కోరారు.ఈ ఏర్పాట్లను వేగవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు ఎస్ ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఈఈ లు అదనపు వైద్య ఆరోగ్య అధికారి డిప్యూటీ డైరెక్టర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కళ్యాణ లక్ష్మీ పథకం పేద ప్రజలకు ఓ వరం లాటిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.గురువారం మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్స్ లో ఉప్పల్ మండలానికి చెందిన 443మంది లబ్ధిదారులకు ఆయైన ముఖ్య అతిధిగా హజరై కళ్యాణ లక్ష్మీ,షాధీ ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమ్లో ఉప్పల్ ఎమ్మార్వో వాణిరెడ్డి,డిప్యూటీ ఎమ్మార్వో సునీల్,కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, శాంతి సాయి జైన్ శేఖర్,పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, రజితా పరమేశ్వర్ రెడ్డి,కక్కిరేణి చేతన,బండారు శ్రీవాణి,లబ్ధిదారులు,స్థానిక నాయకులు పాల్గోన్నారు.

# పేద మధ్య తరగతి వారికీ అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని, పేద మధ్య తరగతి వారికీ అందుబాటులో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నిర్వాహకులకు సూచించారు. గురువారం కూకట్ పల్లి డివిజన్ అస్బెస్టాస్ కమాన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, డాక్టర్ సునీత, డాక్టర్ బాలలింగం, డాక్టర్ శౌకత్ అలీ, ఫెరోజ్, నరేష్, మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మల్కాజిగిరి
జోన్ ఇన్‌ఛార్జ్
కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# జైనూర్ ఘటనను తీవ్రంగా ఖండించిన వి.హెచ్.పి

- బాధితురాలికి కార్పొరేట్ వైద్యం అందించాలి - నిందితులను కఠినంగా శిక్షించాలి - దోషులకు మద్దతు పలుకుతున్న స్థానిక డిఎస్పిని సస్పెండ్ చేయాలి - గిరిజన ప్రాంతంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ముస్లింలను ఖాళీ చేయించాలి - రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి - గిరిజన మహిళలపై దాడిని ఖండిస్తూ.. మానవహక్కులు, మహిళా సంఘాలు స్పందించాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:సభ్య సమాజం విస్తు పోయేలా చోటు చేసుకున్న జైనూరు సంఘటనను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఆసిఫాబాద్ జిల్లా జైనురులో గిరిజన మహిళ ను చంపేందుకు తీవ్రంగా ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన మహిళ కు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించాలని డిమాండ్ చేసింది. గురువారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సునీత రామ్మోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో గిరిజనులపై దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఓట్ల కోసం పాకులాడటం సిగ్గుచేటు అన్నారు. చట్ట వ్యతిరేకంగా గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ముస్లింలను అక్కడి నుంచి తరిమివేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంప్రదాయాలను ధ్వంసం చేస్తూ గిరిజన మహిళలపై అత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులపై కఠిన శిక్షలు విధించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు చొరవ తీసుకొని ఈ విషయంపై బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. అత్యాచారానికి యత్నించిన ముస్లిం యువకులను బహిరంగంగా శిక్షించాలని.. మరోసారి హిందూ మహిళల వైపు చూడకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. జైనుర్ సమీపంలో ఆటోలో ఒంటరిగా వెళ్తున్న మహిళపై అత్యాచారం చేసేటందుకు ప్రయత్నించడంతో.. ప్రతిఘటించిన మహిళను చంపేయాలనే కుట్రతో బండరాళ్లతో మోదడం అత్యంత ఘోరమన్నారు. మహిళా చనిపోయిందని భావించి, ఆమెపై ఉన్న నగలను దొంగలించి వెళ్లిపోవడం అత్యంత హేయమన్నారు. అదృష్టవహస్తు మహిళ బతికి ఇంటికి రావడంతో విషయం వెలుగులోకి వచ్చిందని.. లేదంటే మహిళా హత్య ను రోడ్డు ప్రమాదంగా చిత్రించే కుట్ర చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి ఘోరం జరుగుతున్నప్పటికీ బాధితుల ఇల్ల పైనే దాడులు చేసి, ఇల్లను తగలబెట్టడం రాక్షసత్వానికి నిదర్శనం అన్నారు. జైనురు తగలబడుతున్నప్పటికీ స్థానిక పోలీసు యంత్రాంగం నిందితులకే వత్తాసు పలికే విధంగా వ్యవహరించాయని ఆరోపించారు. స్థానిక డిఎస్పి నీ వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. 1/ 70 యాక్ట్ అమల్లో ఉన్న ప్రాంతంలో గిరిజనుల ఆస్తులను ముస్లింలు ఎలా కొంటున్నారని.. చట్టం దానిని ఏ విధంగా ఆమోదిస్తుందని విశ్వహిందూ పరిషత్ నేతలు ప్రశ్నించారు. ఆదిలాబాద్ అడవుల్లో నిరంతరం హిందువులను టార్గెట్ గా చేసుకొని దాడులు చేస్తున్నప్పటికీ పోలీసులు ఏమాత్రం స్పందించకపోవడం లేదని ఆరోపించారు. హిందూ వ్యతిరేక చర్యలకు మద్దతు పలకడం ఏమాత్రం తగదని రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంబడే ఆ ప్రాంతం నుంచి ముస్లింలను ఖాళీ చేయించి, గిరిజన హక్కులను కాపాడాలన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలపై జరుగుతున్న దాడులను అరికట్టి గిరిజనులను రక్షించాలని వారు డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, రాష్ట్ర ప్రచార సహ ప్రముఖ్ రేగు అనిల్ పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ టూరిజం విభిన్న ఆఫర్లను ప్రకటించింది



హైదరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రం యొక్క అద్భుతమైన పర్యాటక ఆఫర్‌లను ప్రదర్శించడం మరియు కీలకమైన పరిశ్రమ వాటాదారుల మధ్య సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా హైదరాబాద్‌లో "గ్రీన్, క్లీన్ %ఆ% సేఫ్ మధ్యప్రదేశ్" థీమ్‌పై మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు రోడ్‌షో ఘనంగా ముగిసింది. రాడిసన్ హోటల్ లో జరిగింది, ఇది మధ్యప్రదేశ్ పర్యాటక రంగం మరియు హైదరాబాద్ స్థానిక వాటాదారుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని చూసింది, దీని ఫలితంగా హార్ట్ ఆఫ్ ఇన్‌క్రెడిబుల్ ఇండియాలో పర్యాటకానికి మంచి అవకాశాలు మరియు ఆశాజనకమైన భాగస్వామ్యాలు ఏర్పడ్డాయి. రాష్ట్రం నిస్సందేహంగా పర్యాటక అనుభవాల నిధి మరియు మొదటి ఎంపిక యొక్క ఆఫ్‌బీట్ మల్టీస్పెషాలిటీ గమ్యస్థానం. పర్యాటక పరిశ్రమలో వేగవంతమైన పరివర్తనతో, మధ్యప్రదేశ్ టూరిం బోర్డు దేశవ్యాప్తంగా సమగ్ర వర్క్‌షాప్‌లను నిర్వహించడానికి కట్టుబడి ఉంది. కీలకమైన పరిశ్రమ వాటాదారుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి రాష్ట్ర పర్యాటక ఆఫర్‌లను రోడ్‌షో హైలైట్ చేసింది. ట్రావెల్ ఏజెంట్లు మరియు టూర్ ఆపరేటర్లు పాల్గొన్న రోడ్‌షోకి ముందు 'మాస్టర్‌క్లాస్' కూడా జరిగింది. అదనపు మేనేజింగ్ డైరెక్టర్,. బిదిషా ముఖర్జీ ఐ ఏ ఎస్ హైలైట్ చేస్తూ "హైదరాబాద్‌లో జరిగిన రోడ్‌షో ఫలితంతో మేము సంతోషిస్తున్నాము. ఇది పర్యాటక పరిశ్రమలో సహకారం యొక్క ప్రాముఖ్యతపై మా నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఈ ఈవెంట్ సందర్భంగా ఏర్పడిన భాగస్వామ్యాలు నిస్సందేహంగా మధ్యప్రదేశ్‌కు పర్యాటక అవకాశాలను మెరుగుపరుస్తాయి. రోడ్‌షో మధ్యప్రదేశ్ యొక్క పర్యాటక సంభావ్యతపై వాటాదారుల మధ్య అవగాహనను మరింతగా పెంచడమే కాకుండా, మధ్యప్రదేశ్ యొక్క ఆఫర్‌లను అన్వేషించడానికి ప్రయాణికులను ప్రోత్సహిస్తూ రెండు ప్రాంతాల మధ్య బలమైన బంధాలను ఏర్పరచింది. "ఈ వర్క్‌షాప్‌లో మరింత వ్యక్తిగతీకరించిన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి వాటాదారులు మార్కెట్‌లో పోటీతత్వాన్ని పొందారు. సమగ్ర రోడ్‌షోలో రాష్ట్రానికి చెందిన 2 జ్యోతిర్లింగాలు, ఉజ్జయినిలోని మహాకాల్ లోక్, రాజా రామ్ లోక్, సల్కాన్‌పూర్‌లోని దేవి లోక్, శక్తిపీఠ్ మరియు ఓంకార్‌సేహవార్‌లోని భారతదేశంలోని అతి ఎత్తైన ఆదిశంకరాచార్య విగ్రహం (108 అడుగులు) నుండి ఆధ్యాత్మిక నైవేద్యాన్ని అందించారు. వారి క్లయింట్‌ల కోసం మరింత అనుకూలీకరించిన మరియు సుసంపన్నమైన ప్రయాణ ప్రణాళికలు మరియు మధ్యప్రదేశ్ కోసం బలమైన న్యాయవాదాన్ని అభివృద్ధి చేయండి. మధ్యప్రదేశ్ 2022లో 34.1 మిలియన్లతో పోలిస్తే 2023లో 112.1 మిలియన్ల పర్యాటకుల సంఖ్యతో కొత్త పర్యాటక రికార్డును నెలకొల్పింది. 785 పులులతో 'టైగర్ స్టేట్ ఆఫ్ ఇండియా' టైటిల్‌ను కలిగి ఉన్న వన్యప్రాణుల పర్యాటకం నుండి మధ్యప్రదేశ్ పర్యాటక ఆఫర్‌లపై వాటాదారులు లోతైన అవగాహన పొందారు. , 14 యూనెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌లతో సహా హెరిటేజ్ టూరిజం, ఉజ్జయినిలోని మహాకల్ లోక్ వంటి కొత్త ఆధ్యాత్మిక కారిడార్లు వంటి కొత్త కార్యక్రమాలు, రాష్ట్రవ్యాప్తంగా 8 నగరాలను కలుపుతూ భారతదేశం యొక్క 1వ ఇంట్రా స్టేట్ ఎయిర్‌టాక్సీ సేవలను ప్రారంభించడంతో మెరుగైన కనెక్టివిటీ, భారతదేశపు మొదటి క్రాఫ్ట్ హ్యాండ్లూమ్ గ్రామం – ప్రాణ్‌పూర్ చందేరి సమీపంలో ఈ సంవత్సరం ప్రారంభించబడింది మరియు మరెన్నో. చందేరి ఫెస్టివల్, కునో ఫారెస్ట్ ఫెస్టివల్, గాంధీసాగర్ ఫారెస్ట్ రిట్రీట్ మరియు జల్ మహోత్సవ్ వంటి మెగా వార్షిక పండుగల సందర్భంగా మధ్యప్రదేశ్ ప్రయాణికులను స్వాగతించడానికి సిద్ధంగా ఉంది.



హైదరాబాద్/మేజర్ న్యూస్ : నేటి తరం విద్యార్థులు తల్లి, తండ్రులను, జ్ఞానాన్ని బోధించిన గురువులను పూజించలేకపోవడం శోషనియమని భారత జాతీయ లోక్ దల్, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర. అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు విచారం వ్యక్తం చేశారు. సర్వేపల్లి రాధా కృష్ణ న్ జయంతి సందర్భంగా లోక్ దళ్ కార్యాలయంలో భారత ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నాటి చదువులు విద్యార్థులకు ప్రభుత్వం ద్వారానే దొరికాయని, నేడు ప్రైవేట్, కార్పొరేట్ దోపిడీ సంస్థలు విద్యా విధానాన్ని దారిమల్లించి లేని సబ్జెక్ట్ లను విద్యాదర్థులపై రుద్దుతూ దోపిడీకి పాల్పడుతున్నాయని నిజాన్ని గుర్తు చేశారు. ఇకనైనా ప్రభుత్వాలు విద్యా, వైద్యం, ఉపాధి, తమ ఆదీనం లోకి తీసుకోవాలని. తద్వారా ప్రజల కు మేలు చేయడమే కాకుండా, ఉచితాల పేరుతో ఇస్తున్న పథకాలను ప్రజలు విస్మరిస్తారని ఆయన ఉదాహరించారు.

## మీషో ఈ పండుగ సీజన్‌లో ది8.5 లక్షల సీజనల్ ఉద్యోగ అవకాశాల కల్పనకు శ్రీకారం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పండుగ సీజన్‌కు ముందు, భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో తన విక్రేత మరియు లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లో ది 8.5 లక్షల కాలానుగుణ ఉద్యోగ అవకాశాలను ప్రారంభించినట్లు ప్రకటించింది, వీటిలో 60% కంటే ఎక్కువ ఉన్నాయి. టైర్ 3 మరియు టైర్ 4 ప్రాంతాలు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే కాలానుగుణ ఉద్యోగాలలో ది70% పెరుగుదలను సూచిస్తుందనీ సంస్థ ఓ ప్రకటన లో పేర్కొంది. ఈ సంవత్సరం, మీషో అమ్మకందారులు పండుగ సీజన్‌లో వారి అవసరాలలో భాగంగా 5 లక్షల మంది సీజనల్ కార్మికులను నియమించుకున్నారు. సార్టింగ్, తయారీ మరియు ప్యాకేజింగ్‌తో సహా వివిధ సామర్థ్యాలలో వారిని సన్నద్ధం చేయడానికి వారు చిన్న మరియు సమగ్రమైన శిక్షణా సెషన్‌లను అందజేస్తున్నారు. అంతేకాకుండా, విక్రేతలు కొత్త ఉత్పత్తులను పరిచయం చేయడం మరియు కొత్త వర్గాల్లోకి ప్రవేశించడం, పండుగల సేకరణలను నిర్వహించడం మరియు పెరిగిన కస్టమర్ డిమాండ్‌లను నెరవేర్చడానికి ఇన్వెంటరీ తనిఖీలను నిర్వహించడం వంటి అదనపు సన్నాహాలు కూడా చేపట్టారు. దేశంలోని లోతైన మూలల్లోని వినియోగదారులకు సేవలందించాలనే దాని నిబద్ధతతో, మీషో ఢిల్లీవెరీ, ఈకామ్ ఎక్స్‌ప్రెస్, షాడోఫాక్స్ మరియు ఎక్స్‌ప్రెస్‌బీస్‌తో సహా ప్రముఖ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ ప్రొవైడర్‌లతో కలిసి పని చేస్తూనే ఉంది. వాల్మోతో పాటు ఈ లాజిస్టిక్స్ భాగస్వామ్యాలు ది3.5 లక్షల కాలానుగుణ ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో సహాయపడ్డాయి. పాత్రలు ఎక్కువగా మొదటి-మైలు, మధ్య-మైలు మరియు డెలివరీ అసోసియేట్‌లను కలిగి ఉంటాయి, పికింగ్, సార్టింగ్, లోడ్ చేయడం, అన్‌లోడ్ చేయడం మరియు రిటర్న్‌లను నిర్వహించడం వంటి విధులకు బాధ్యత వహిస్తారు. దీని గురించి వ్యాఖ్యానిస్తూ, సి.ఎక్స్.వో, ఫుల్‌ఫిల్‌మెంట్ అండ్ ఎక్స్‌పీరియన్స్, మీషో సౌరభ్ పాండే మాట్లాడుతూ "చిన్న వ్యాపారాలు మరియు స్థానిక తయారీదారుల వృద్ధిలో మీషో కీలక పాత్ర పోషించింది. ఈ పండుగ సీజన్‌లో, ముఖ్యంగా టైర్-3లో మరియు నగరాలకు మించి 8.5 లక్షల సీజనల్ ఉద్యోగాలను ప్రారంభించినందుకు మేము చాలా సంతోషిస్తున్నామనీ అన్నారు.

## స్టైల్‌కాస్ట్ 8.0 మేడమ్, కామ్లా బార్సిలోనా మరియు ఎంసీక్రెట్‌తో కొత్త ట్రెండ్‌లను సెట్ చేసింది




హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్టైల్‌కాస్ట్ 8.0, ప్రఖ్యాత ఫ్యాషన్ బ్రాండ్‌లు మేడమ్, కామ్లా బార్సిలోనా ద్వారా స్ప్రింగ్-సమ్మర్'25 కలెక్షన్ బి 2 బి ప్రివ్యూ జూలై 30న గొప్పగా పునరాగమనం చేసింది. దాని మునుపటి ఎడిషన్ వలె, రోడ్‌షో పరిశ్రమ నుండి గణనీయమైన ప్రశంసలను పొందింది. ఇది బ్రాండ్‌ల 2025 వేసవి సేకరణల ప్రివ్యూ. ఈ బ్రాండ్‌ల యొక్క మాతృ సంస్థ అయిన జైన్ అమర్ సంభావితమై మరియు హోస్ట్ చేసిన స్టైల్‌కాస్ట్ 8.0 సేకరణలను ప్రదర్శించింది మరియు పంపిణీదారులు మరియు భాగస్వాముల కోసం ప్రీ-ఆర్డర్ ఎంపికలను అందించింది స్టైల్‌కాస్ట్ 8.0 గురుగ్రామ్‌లోని గ్రాండ్ హయత్‌లో జూలై 30 నుండి ఆగస్టు 01 వరకు నిర్వహించబడింది మరియు ఫ్రాంచైజ్ భాగస్వాములు, మరిన్నింటితో సహా దేశవ్యాప్తంగా ఉన్న అతిథులను స్వాగతించారు. అగ్రశ్రేణి ఫ్యాషన్ నిపుణులు మరియు పరిశ్రమ ప్రముఖులచే అలంకరించబడిన ఈ ప్రదర్శనలో బ్రాండ్ యొక్క తత్వాలు మరియు విలక్షణమైన డిజైన్‌లను ప్రతిబింబించే శక్తివంతమైన మరియు ప్రత్యేకమైన దుస్తులను ప్రదర్శించారు. స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్ 2025 ప్రతి బ్రాండ్ నుండి సిగ్నేచర్ స్టైల్‌ల ద్వారా వర్గీకరించబడుతుంది, ఇది ప్రతి అభిరుచికి తగినట్లుగా బోల్డ్, దృఢమైన మరియు సమకాలీన రూపాలను అందిస్తుంది. "రోడ్‌షో మా భాగస్వాములను ప్రత్యక్షంగా అనుభవించడానికి అనుమతిస్తుంది, మా తదుపరి సంవత్సరం వేసవి ఆఫర్‌లు. స్టైల్‌కాస్ట్ 8.0 ఒక థ్రిల్లింగ్ ఈవెంట్ మరియు అద్భుతమైన స్పందన చూసి మేము సంతోషిస్తున్నాము, "అని జైన్ అమర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్ అఖిల్ జైన్ అన్నారు. జైన్ అమర్, మేడమ్, కామ్లా బార్సిలోనా, ఎమ్‌సీక్రెట్ బ్రాండ్‌ల పోర్ట్‌ఫోలియోతో భారతదేశంలోని ప్రముఖ ఫాస్ట్ ఫ్యాషన్ సమ్మేళనాలలో ఒకటి. మేడమ్, ప్రీమియం మహిళల పాశ్చాత్య దుస్తులు బ్రాండ్‌బీ కామ్లా బార్సిలోనా పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ ప్రీమియం ఫ్యాషన్‌ను అందించడంలో ప్రసిద్ధి చెందింది హిళలకు సౌకర్యవంతమైన దుస్తులతో ఆఫర్‌లను మరింత వైవిధ్యపరుస్తుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యతోపాటు ఉపాధ్యాయులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది : భట్టి విక్రమార్క

### ప్రభుత్వ విద్యాసంస్థలకు ఫ్రీకరెంట్ జీవో విడుల







ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రవీంద్రభారతిలో రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం చేసారు. 150మంది ఉపాధ్యాయులను సత్కరించారు. విజ్ఞానంతో పాటు విద్య సంస్కారాన్ని ఇవ్వాలని, మంచి సమాజనిర్మాణానికి ఉపయోగపడేలా చేసేది గురువులేనని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెట్టినప్పుడు అమలుకు ఉపాధ్యాయులు దోహదపడ్డారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు,డీయస్సీ ఏర్పాటుచేసి టీచర్ల నియామకాలను చేపడ్తుందని,త్వరలో డీఎస్పీ రిజల్ట్స్ వస్తాయన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు వాటిని మహిళాసంఘాలకు బాధ్యతలు అప్పగించామన్నారు. పాఠశాలల పారిశుద్ధ్యానికి 136కోట్ల రూపాయలతో శానిటేషన్‌కు నిధులు ఈ ఆర్థికసంవత్సరంలో కెటాయించామన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపేది విద్యద్వారా వచ్చిన మానవవనరులే దోహదపడతాయన్నారు. గురువుల సమస్యలను చర్చించడానికి ,పరిష్కరించడానికి రాష్ట్రప్రభుత్వం ముందుంటుందని భట్టి విక్రమార్కపేర్కొన్నారు .పరిశ్రమలకు పనికివచ్చే సిలబస్‌తో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించిందని తెలిపారు. ఐటీఐ సెక్టర్లలను ఇండస్ట్రీలకు పనికివచ్చేలా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ వ్యవస్థ బాగు అయ్యేందుకు 300కోట్లు మౌలిక వసతులు,నిర్మాణాల కోసం కెటాయించామని, ఓయూకు 100కోట్లు కెటాయించామన్నారు. ప్రభుత్వం అందించే విధానపరమైన నిర్ణయాలకు ఉపాధ్యాయ వర్గం సహకరించాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యుత్ బిల్లులు ను రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని, దానికి సంబంధించిన జీవోను విద్యుత్ శాఖనుండి విడుదల చేసామన్నారు. ఉచిత కరెంట్‌ను అందిస్తామన్నారు. 27862 విద్యాసంస్థలకు ఈ ఫ్రీకరెంట్ వర్తిస్తుందన్నారు. తెలంగాణప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యాకమిషన్లు ఇచ్చిన రిపోర్టులను చదవాలని సూచించారు. విద్య మనిషిని సంపూర్ణమానవుడి గా మారుస్తుందన్నారు. పొలిటీషియన్ డే ఉండదు కానీ టీచర్స్ డే ఉంటుందని,టీచర్ గొప్పవాడని అన్నారు. టీచర్లు తమ వృత్తిపరమైన సమస్యలను ఆయా సంబంధ శాఖ అధికారులు, మంత్రులు పరిష్కరిస్తారని, ఉపాధ్యయులు కేవలం విద్యావ్యవస్థ మెరుగుకోసం కృషిచేయాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

తల్లిదండ్రులతో సమానంగా గురువును ఆచార్యదేవోభవ అని సమాజం గౌరవిస్తుందన్నారు. ఉపాధ్యాయులే సమాజనిర్మాణానికి పునాది అన్నారు. భవిష్యత్తు సమాజాన్ని తయారు చేసేది ఉపాధ్యాయులే నని అన్నారు. ప్రజాప్రభుత్వం విద్యావ్యస్థకు సంబంధించి ఎన్నో మార్పులను,సంస్కరణలను తీసుకువస్తుందని, వాటిని టీచర్లు ఆహ్వానించి అమలు చేయాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు సమస్యలు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదని, ఉపాధ్యాయులు కూడా బాధ్యతగా పనిచేసి న్యాయం చేయాలని కోరారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ సామాజిక వర్గాలు విద్యలోకి వస్తున్నారని ఇది విద్యారంగంలో వచ్చిన గొప్ప మార్పు అని ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం పేర్కొన్నారు. విద్య గౌరవాన్ని ఇచ్చేమూడోకన్న అని సామాన్యులు సైతం గ్రహించడం శుభపరిణామమన్నారు. ఇది సామాజిక మార్పుకు పునాదులు వేసిన్నట్లేనని ఉపాధ్యాయులు ఈ కీలకభూమిక వహిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బుర్రావెంకటేశం, రఘోత్తమ రెడ్డి,ప్రొ.లింబాద్రి,దేవసేన ,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటరార్క్ కొత్త ప్లాంట్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇంటరార్క్ బిల్డింగ్ ప్రొడక్ట్స్ కంపెనీ ప్రీ–ఇంజనీర్డ్ బిల్డింగ్ ఉత్పత్తుల తయారీకి తమ 5 వ ప్లాంట్ ను నెల్లూరు జిల్లా లోని అత్తివరంలో ప్రారంభించింది. ఇది కంపెనీకి చెందిన నాల్గవ ఇంటిగ్రేటెడ్ ప్లాంట్. అత్యాధునిక సాంకేతికతో ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ లో ప్రీ ఇంజీనీర్డ్ బిల్డింగ్ ఉత్పత్తులు, ప్రీ ఇంజనీర్డ్ మెటల్ రూఫింగ్, క్లాడింగ్ వ్యవస్థలు తయారు చేస్తారు. 10 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్ లో మొదటి దశలో 4ఎకరాలను వినియోగించ నుండటంతో పాటుగా రూ. 40 కోట్ల పెట్టుబడి పెట్టారు. దీనితో ఇంటరార్క్ యొక్క స్థాపిత సామర్థ్యము సంవత్సరానికి 20,000 మెట్రిక్ టన్నులకు పెరుగుతుంది. ఈ ప్లాంట్ ద్వారా 250 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ నందా తెలిపారు. ఈ కంపెనీ ప్రారంభించారు దీనితో పాటుగా కంపెనీ రెండో దశ నిర్మాణాలకు శంకుస్థాపన కూడా చేసింది. రాబోయే 7–8 నెలల్లో ఇది ప్రారంభ మవుతుందని కంపెనీ తెలిపింది. ఈ దశ పూర్తయితే స్థాపిత సామర్థ్యం 40 వేల మెట్రిక్ టన్నులకు పెరిగి మొత్తం సామర్థ్యం 2 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుతుందని వెల్లడించింది.

## విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడే : కార్పొరేటర్ అగం పాండు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని కార్పొరేటర్ అగం పాండు అభివర్ణించారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం బాచుపల్లిలో ప్రైమరీ, జడ్పీహెచ్‌ఎస్ స్కూల్స్ అలాగే రాజీవ్ గాంధీ నగర్, సాయి నగర్, ఇందిరా నగర్ కాలనీ స్కూల్స్‌లో ఉన్నటువంటి మొత్తం 80 మంది టీచర్స్ కి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అగం పాండు సన్మానం చేయడం జరిగింది. విద్యా వాలంటీర్స్, అంగన్వాడీ టీచర్లు కూడా ఇందులో పాల్గొన్నారు. గత 10 సంవత్సరాల నుండి మమల్ని గౌరవిస్తున్నటు టీచర్స్ అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన కార్పొరేటర్ ఆగం పాండు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థుల మనస్సులను మరియు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ ఉపాధ్యాయ దినోత్సవానికి అపారమైన ప్రాముఖ్యత ఉందినీ. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య బంధాన్ని జరుపుకోవడానికి మరియు ఉపాధ్యాయులు తమ వృత్తికి తీసుకువచ్చే కృషి, అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝుళిపిస్తున్న నాంపల్లి సర్కిల్ –12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పగిడి .కృష్ణమూర్తి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గ్రేటర్ హైదరాబాద్‌లో హైడ్రా చేపడుతున్న అక్రమ నిర్మాణాలు,కట్టడాల కూల్చివేతలను ఆదర్శంగా తీసుకుని,బల్దియా మెహిదీపట్నం సర్కిల్ –12 పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు బల్దియా టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పగిడి కృష్ణమూర్తి,వారి సిబ్బందికల్సి గత నెలనుంచి కూల్చివేతలకు శ్రీకారంచుట్టి,అక్రమ నిర్మాణదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే సహించే దిలే దని ,నాలాలను ఆక్రమించుకుని,అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిపైకూడా పూర్తి దృష్టిని కేంద్రీకరించి,ఆలాంటి కట్టడాలను కూడా కూల్చివేసేందుకు నడుంబిగించారు. వరద నీరు సులువుగా వెళ్ళేందుకు అడ్డంగా నిర్మించిన కట్టడాలను తొలగించడమేగా లక్ష్యంగా చేసుకున్నారు. ఇప్పటికే సర్కిల్–12 పరిధిలోని విజయనగర్‌కాలనీ, మాసబ్‌ట్యాంక్,నవోదయకాలనీ,అయోధ్యనగర్ కాలనీ,భోజగుట్ట,మల్లేపల్లి,ఏ.సి.గార్డ్స్,ఆసిఫ్‌నగర్ ప్రాంతాల్లో ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికార, సిబ్బందికల్సి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అంతేగాక కొన్ని అక్రమ కట్టడాల కూల్చివేతల్లో భవన నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారుల కూల్చివేతలకు అడ్డుకట్ట వేయడంతో ,నేరుగా లోకాయుక్త,సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించి, న్యాయపరమైన కేసులను కోర్టులో పరిష్కరించుకుని,బల్దియాకు అనుకూలంగా వచ్చిన కేసుల్లోకూడ ఏమాత్రం ఉపేక్షించకుండా అక్రమ కట్టడాలనుకూడ కూల్చివేసేందుకు శ్రీకారంచుడుతున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పగిడి కృష్ణమూర్తి గురువారం తన కార్యాలయంలో విలేకరులకు వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగ్గా బహుళ అంతస్థులు నిర్మించాలనుకునే యాజమానులు తప్పని సరిగ్గా బల్దియాలోని టౌన్ ప్లానింగ్ విభాగం కార్యాలయాన్ని సందర్శించి, అనుమతికోసం దరఖాస్తు చేసుకుని,బల్దియా అభివృద్ధికి సహకరించాలన్నారు. వరద నీరుకు అడ్డుగా,నాలాలను కబ్జాచేసి,అక్రమ నిర్మాణాలు చేపడితే ఏమాత్రం సహించేదిలేదని, నిర్దాక్షిణ్యంగా అట్టి కట్టడాలను కూల్చివేయడమే తమ విధులుఅని టౌన్ ప్లానింగ్ అధికారి చెబుతున్నారు. ఏది ఏమైనా నాంపల్లి నియోజకవర్గంలో ఏ టౌన్ ప్లానింగ్ అధికారి హాయంలో చేపట్టలేని అక్రమ కట్టడాల కూల్చివేతలు,ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి.గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న పగిడి కృష్ణమూర్తి కావడం ఎంతో గమనార్హం. ఏందుకంటే,.... అక్షరాల ఈ ఇలాఖా మజ్లీస్‌కు బాగా పట్టుకున్న నియోజకవర్గం,మజ్లీస్ పార్టీ ప్రాబల్యం ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చివేయడం అంత ఆశామాషీకాదు. అయినప్పటికి, ఇక్కడి టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బందిమాత్రం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా తమకు అప్పగించిన బాధ్యతలను తు.చ. తప్పకుండా నిర్వహించి,తమ సత్తాను చాటుకుంటున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు నిజాంపేట్ ఫీడర్, ఎస్‌ఎంఎస్ ఎస్‌ఎల్జి ఫీడర్లు, మావిల్లాస్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాసలకేవీ, పోలీస్టేషన్, బాచుపల్లి గ్రామం, మమతాహాస్పిటల్ ఎదురుగా రైసినియా బుల్డర్స్, సికార్‌విల్స్ నుండి బాచుపల్లి సిగ్నల్ మెయిన్ రోడ్, బాచుపల్లి సిగ్నల్ నుండి నిజాంపేట్ మెయిన్‌రోడ్, మావిల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాచుపల్లి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.